## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 235 గురువారం, మార్చి 27, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# అడుక్కుతినే బెగ్గర్లు విలేకరులు

## సంబోధించిన అటవీ శాఖ అధికారి శ్యామసుందర్

### అవినీతి అధికారుల్లో అగ్రగన్యుడు అలసత్వపు మాటల్లో నిశేష్టుడు...!

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్**
**మార్చి 27 జనసముద్రం న్యూస్**














రైల్వే కోడూరు రేంజర్ మాట్లాడుతూ:– విలేకరులుగా పనిచేసే అన్ని పత్రికల విలేకరులు,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు అడుక్కుతినే బెగ్గర్లని,ఒక్కరు కూడా నీతి నిజాయితీగా లేరని, ఆయన ఊగిపోతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారిదిలా పనిచేసే విలేకరులను రైల్వే కోడూరు ఎఫ్ఆర్ఓ సంబోధించారు. వివరాల్లోకి వెళితే రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల తీరు ఒక ఎత్తు అయితే ఈ అడవిరాజా ఎఫ్ ఆర్ వో శ్యామ సుందర్ తీరు భిన్నంగానే ఉంటుంది. పాత్రికేయులకు, ప్రభుత్వ అధికారులకు ఎంతో సత్సంబంధాలు కలిగి ఉండడం సహజం. అన్ని శాఖల అధికారులు వారి పనితీరు ప్రజా సేవకులుగానే అలవరించుకుని విధులు నిర్వహిస్తారు. నిత్యం ప్రతిక్షణం అవినీతికి పాల్పడే ఈ అటవీ శాఖ అధికారి ఆ శాఖలోని కిందిస్థాయి సిబ్బందే కాదు ప్రజలపై కూడా దౌర్జన్య పెత్తనం చెలాయించి పబ్లిక్ సర్వెంట్లనే విధానాన్ని ఆయన మరిచారు. బుధవారం ఓ పాత్రికేయుడు అక్రమ కలప పై ఆ అధికారిని వివరణ కోరెందుకు ఫోన్ ద్వారా ప్రయత్నించారు. దీంతో ఆ అధికారి తాను విలేకరినని అడ్రస్ చెప్పే లోపే ఆయన విరుచుకుపడి కోడూరు లో ఉండే చిన్న పెద్ద అన్ని పత్రికల దొంగ నా కొడుకులు, బెగ్గర్లని, నిద్రలేస్తే బజార్లో పెడితే అడుక్కుతినే మీరు అధికారులను ప్రశ్నించే హక్కు మీకు ఎవరు ఇచ్చారు అని, వీధి లమ్మిడితే అడుక్కుతినే బిచ్చగాళ్ళ కంటే పత్రికా విలేకరులైన మీ బ్రతుకులు అంతకంటే దారుణంగా ఉన్నాయని, ఎన్నో చోట్ల నేను విధులు నిర్వహించాను. రైల్వే కోడూరులో ఉండే దగ్గర్లాంటి నా కొడుకులు విలేకరులను ఎక్కడ చూడలేదన్నారు. ఈ ప్రాంతానికి నేను రేంజర్ అని,

(మిగతా 2వ పేజీలో)

# ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగుల బకాయిలు విడుదల : సీఎం చంద్రబాబు

9 నెలల్లో ఉద్యోగులకు రూ.7,230 కోట్ల బకాయిలు విడుదల చేశామన్న సీఎం

గత ప్రభుత్వం రూ.20,637 కోట్ల బకాయిలు పెట్టిందని వ్యాఖ్య

సౌలభ్యాన్ని బట్టి మిగిలిన బకాయిలు విడుదల చేస్తామని వెల్లడి




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గత ప్రభుత్వం చెల్లించకుండా నిలిపివేసిన బకాయిలలో రూ. 7,230 కోట్లను ప్రస్తుతానికి విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇదివరకే రూ. 1,030 కోట్లు విడుదల చేశామని, తాజాగా ఇప్పుడు మరో రూ. 6,200 కోట్లు విడుదల చేశామని ఆయన గుర్తు చేశారు. సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి న్యాయంగా అందాల్సిన అలవెన్సులు అందించకుండా గత ప్రభుత్వం ఏకంగా రూ. 20,637 కోట్ల బకాయిలు పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగులకు ఆ బకాయిలలో కొంత చెల్లించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగులకు వారి బకాయిలు విడుదల చేస్తున్నామని చెప్పారు. మిగిలిన బకాయిలు కూడా వెసులుబాటును బట్టి విడుదల చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి చొరవ తీసుకోవాలని సూచించారు. పీ4 కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ఉద్యోగుల కుటుంబాలు కూడా తమకు చేతనైనంతలో ఒక పేద కుటుంబాన్ని పైకి తీసుకురావడానికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు.

**ఆన్ లైన్ బెట్టింగ్ లపై చంద్రబాబు కీలక నిర్ణయం**

బెట్టింగ్ యాప్ లు ఎంతో మంది జీవితాలను సర్వనాశనం చేస్తున్నాయి. వీటి బారిన పడిన ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ యాప్ లను

(మిగతా 2వ పేజీలో)

## ఉప ఎన్నికలపై కోర్టు నిర్ణయిస్తుంది, రేవంత్ సీఎంలా వ్యవహరించాలి: కేటీఆర్



రాష్ట్రంలో ఉప ఎన్నికలు రాబోవన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ వేదికగా తీర్పు ఇవ్వాలని చూస్తున్నారని విమర్శ

సుప్రీంకోర్టు కంటే తాను ఎక్కువ అని సీఎం భావిస్తున్నారని విమర్శ

## హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడలేను.. నేను తెలుగు బిడ్డను: మంత్రి సీతక్క



తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానన్న సీతక్క

తనకు హిందీ, ఇంగ్లిష్ రాదని చెప్పడం సరికాదన్న సీతక్క

అక్బరుద్దీన్ ఒవైసీని ఉద్దేశించి మంత్రి సీతక్క వ్యాఖ్యలు

## రేవంత్ మంచోడు కాబట్టే మీరు ఫాంహౌస్‌లో హాయిగా ఉన్నారు: రాజగోపాల్ రెడ్డి



రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ అప్పులపాలు చేసిందన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

బీఆర్ఎస్‌కు నాయకుడే లేడని ఎద్దేవా

అధికారం లేకపోయేసరికి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శ

# 'లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు'



ఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా స్పీకర్ మైక్ ఇవ్వడం లేదు. నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారని' ఎద్దేవా చేశారు. లోక్‌సభలో తన ప్రసంగంపై రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదని, కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదని అన్నారు. 'ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని ఆయన్ని అభ్యర్థించాను. కానీ అతను (స్పీకర్) పారిపోయాడు. ఇది సభను నడపడానికి మార్గం కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించడానికి అవకాశం ఇవ్వడమే ఈ సమావేశం ఉద్దేశ్యం. నేను లేచి నిలబడినప్పుడల్లా నాకు మాట్లాడేందుకు అనుమతి ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలని అనుకుంటున్నామో అది చెప్పాలి. అందుకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. అరె ఒక్క మాట కూడా మాట్లాడలేదు. 7–8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు కుట్ర జరుగుతోంది. ఆ రోజు కూడా అంతే ప్రధాని మోదీ కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి ప్రధాని మోదీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ నాకు అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. కానీ మమ్మల్ని మాట్లాడటానికి అనుమతించడం లేదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం' అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

# మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కీలక ప్రకటన

**ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి**

**కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న మంత్రి**

**ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక ఎదురుదెబ్బ అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**



మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన విజిలెన్స్ నివేదిక అందినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక అందిన వెంటనే మరమ్మతులపై దృష్టి సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లేవనెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ పేర్కొన్నప్పటికీ, నిర్మాణంలో సీకెంట్ పైల్స్ ఉపయోగించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే తాను స్వయంగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో)

# హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడలేను.. నేను తెలుగు బిడ్డను: మంత్రి సీతక్క



“నేను తెలుగు గడ్డ మీద పుట్టాను. నా మాతృభాష తెలుగు. అందుకే నేను హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడలేను. నేను తెలుగు వ్యక్తిని” అని తెలంగాణ మంత్రి సీతక్క శాసనసభలో అన్నారు. మజ్లిస్ పార్టీ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు హిందీ, ఇంగ్లిష్ రాదని చెబుతున్నారని, కానీ తాను తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానని ఆమె అన్నారు.

**పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం**

పంచాయతీరాజ్ సవరణ బిల్లును తెలంగాణ శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ఈ బిల్లుపై చాలామంది సభ్యులు విలువైన సూచనలు చేశారని, ఈ బిల్లులో లేని అంశాలను సభ్యులు ప్రస్తావించారని తెలిపారు. సభ్యులు ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలిస్తామని ఆమె వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు షెడ్యూల్ ఏరియాలో గుర్తించారని, ఆ చట్టాన్ని 1/70గా పిలుస్తారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పించేందుకు, అభివృద్ధి జరిగేందుకు 1/70 చట్టం కృషి చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఏజెన్సీ ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అయితే అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు. ములుగును మున్సిపాలిటీగా చేసుకుంటున్నామని సీతక్క అన్నారు. ప్రజల అభిప్రాయం, కలెక్టర్లు పంపిన ప్రతిపాదనల ఆధారంగా మున్సిపాలిటీలుగా నవీకరిస్తున్నట్లు తెలిపారు. కొన్ని గ్రామాలు ఒక మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నాయని, రెవెన్యూ పరంగా మరో మండలంలో ఉంటున్నాయని, ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మనం ఆమోదించుకున్నామని, కేంద్రం ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయని అన్నారు. అన్ని పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

## భద్రాచలంలో విషాదం.. బిల్డింగ్ కూలి పలువురి మృతి

భద్రాచలం   భద్రాచలంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ ఆరు అంతస్తుల భవనం నిట్టనిలువునా కూలిపోయింది.. ఇద్దరు తాపీ మేస్త్రీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. అయితే పలువురు కూలీలు కూడా ఉండే అవకాశముందని అనుమానిస్తున్నారు. బాధితులను కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం భద్రాద్రి రామయ్య ఆలయానికి కూతవేటు దూరంలో (సూపర్ బజార్ సెంటర్‌లో) ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీపతి నేషనల్ సేవా ట్రస్టుకు చెందిన శ్రీ విజయ కనకదుర్గ భవానీ దేవస్థానం భద్రాద్రి భవానీ పేరుతో అక్కడ భవన (గుడి) నిర్మాణం చేపట్టింది. సుమారు 35 ఏళ్ల క్రితం నిర్మించిన పాత ఇంటిపైనే సామర్థ్యానికి (జీం1కు అనుమతి) మించి జీం5 నిర్మాణం చేపట్టడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఒక్కసారిగా భవనం పేక మేడలా కూలి పెద్ద శబ్దాలు రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో స్థానిక జగదీశ్‌కాలనీకి చెందిన మేస్త్రీ పడిచాల ఉపేందర్‌రావు, లంబాడీ కాలనీకి చెందిన మేస్త్రీ కామేశ్ ఉన్నట్లు వారి కుటుంబీకుల ద్వారా తెలిసింది. ప్రమాద విషయం తెలిసి ఇద్దరి కుటుంబీకులు అక్కడికి చేరుకొని బోరున విలపించారు. అయితే మేస్త్రీలకు సాయంగా కూలీలు కూడా అక్కడ ఉండే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం ఘటనపై స్థానికుల సమాచారంతో రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు శాఖ అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ తదితరులు హుటాహుటిన చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సింగరేణి రెస్క్యూ బృందాన్ని రప్పించారు. సింగరేణి కార్మికులు సారపాక ఐటీసీ నుంచి తెప్పించిన యంత్రాలతో శిథిలాలు తొలగిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో చిక్కుకుపోయిన మేస్త్రీ కామేశ్ తనను కాపాడాలంటూ అరుస్తున్నట్లు సహాయక సిబ్బంది గుర్తించారు. అతడున్న గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు అందిస్తున్నారు. కలెక్టర్ జితేశ్‌తో పాటు అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకుపోయారన్న దానిపై అధికారులు స్పష్టతనివ్వలేదు. ఇటు భవన యజమాని శ్రీపతి దంపతులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం.



## పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి చర్యలు

### మొల్తూరు, పెరుగొండ సమస్యలపై దృష్టి

### డిప్యూటి సిఎం ఆదేశాలతో 28న గ్రామసభలు



అమరావతి, గ్రామీణాభివృద్ధి శాఖను ప్రత్యేక స్వీకరించి, అభివృద్ధిపై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పశ్చిమ గోదావరి జిల్లాపై ఇప్పుడు ఫోకస్ పెట్టారు. చిన్నతనంలో పవన్ పెరిగిన ప్రాంతాలైన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే తన పేషీ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో, మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి కోసం ఈ నెల 28న గ్రామ అభివృద్ధి సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 28వ తేదీ ఉదయం మొగల్తూరు, సాయంత్రం పెనుగొండల్లో గ్రామలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేషి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభివృద్ధి సభల్లో గ్రామస్తులు, అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. ఆయా గ్రామాలకు కావల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై చర్చించి వాటిపై దృష్టిపెడతారు. అదే సమయంలో అయా గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే అర్జీలను సైతం అధికారులు స్వీకరించి వాటి పరిష్కారంపై దృష్టిపెడతారు. తమ గ్రామాలకు సంబంధించి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని.. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు చెప్పుకునే అవకాశం రావడంతో పెనుగొండ, మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రజలు వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, ఫైర్ ఇంజన్లు, ఇతర మౌలిక వసతుల కల్పన అంశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో పెనుగొండ గ్రామానికి సంబంధించి ఉన్న సమస్యలు అన్నింటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సభకి హాజరుకావాలని ఇప్పటికే జనసేన నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.. మరోవైపు మొగల్తూరు గ్రామంలో ఎప్పటి నుంచో ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ, రహదారుల విస్తరణ వంటి అంశాలతో పాటు– పర్యాటకంగా ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. వర్షాకాలంలో మురుగునీరు నేరుగా పంట కాలవల్లోకి చేరుతున్న పరిస్థితిపై అక్కడే రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించేందుకు రైతుల సైతం సిద్ధమవుతున్నారు. ఇంతకాలం సమస్యలు అపరిష్కృతంగా ఉండడానికి కారణాలు ఏంటి, భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో చేయబోయే అభివృద్ధి పనులు ఏంటనే అంశాలను మరింత లోతుగా ఆరా తీస్తున్నారు.

## అడుక్కుతినే బెగ్గర్లు విలేకరులు

నాకు ఇష్టం వచ్చిన చెట్లను,నా కనుచూపు మేరలో పల్లె మొదలుకుని పెద్ద అడవిలో ఉండే ఎర్రచందనం వరకు నరికించి అమ్ముకుని సొమ్ము చేసుకునే సత్తా, హక్కు నాకు ఉందని, ప్రతి నెల క్రమం తప్పకుండా కొయ్యి మిల్లులకు ఎంత అక్రమ కలపను అనుమతులు లేకుండా తన పేరు చెప్పి వెళుతుందో, అక్కడి నుంచి వచ్చే ప్రతి నెల నా అక్రమ మామూళ్లు అంతే స్థాయిలో ఉంటాయి. ప్రభుత్వానికి నా నుంచి 100 రూపాయలు చలానా చెల్లిస్తే నా జేబులోకి అక్రమ సంపాదన ఒక లక్ష ఉండాల్సిందే ఇది నా ఉద్యోగ కెరీర్లో జరుగుతున్న దందా నా ధైర్యం. నా పై స్థాయి అధికారులకే నేను సంపాదించే అక్రమ సంపాదన ప్రభుత్వానికి చెల్లించే చలానాల విషయాలు వారికి ఎరికే. అటువంటి అధికారులే నన్ను ప్రశ్నించేందుకు దమ్ము ధైర్యం చాలదు అంటే నా నుంచి నా అక్రమ సంపాదన ఏ మేరకు వెళితే పై స్థాయి నేనంటే ఉచ్చలు పోస్తున్నారో గుర్తుపెట్టుకోండి. అడవికి సింహం రాజు అయితే అటవీ శాఖ అధికారులకు కింద స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు శ్యామ సుందరే రాజు. మీరెంత?నిద్రలేస్తే బజార్లు, బంకుల దగ్గర అడక్కుతినే విలేకరుల నా కొడుకులు మీరు నన్ను ప్రశ్నించడమా! ఎవర్రా మీరు? నా అవినీతిని గురించి ఇంకెప్పుడైనా ప్రశ్నించిన పత్రికల్లో ప్రచురించినా కేసులు పెట్టి ఒక్కొక్క నా కొడుకుని మక్కిలు ఇరగ తన్నిస్తానని ఊగిపోయారు. ఈ విషయమై జనసముద్రం జిల్లా ఇన్చార్జి వివరణ కోరగా మాట్లాడింది విన్నారు కదా అదే నా సమాధానం ఇస్తూ  అని ఫోన్ కట్ చేశారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగుల బకాయిలు విడుదల : సీఎం చంద్రబాబు

సినీ నటులు, యూట్యూబర్లు, క్రీడాకారులు ప్రమోట్ చేస్తుండటంతో... ఎంతోమంది వీటికి ఆకర్షితులవుతున్నారు. ఒక్కసారి బెట్టింగ్ వలలో పడ్డారంటే... ఇక బయట పడటం దాదాపు అసాధ్యమనే చెప్పొచ్చు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం కలకలం రేపుతోంది. ఈ యాప్ లను ప్రమోట్ చేసిన పలువురు సెలబ్రిటీలు కేసులు ఎదుర్కొంటున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పై ఉక్కుపాదం మోపుదామని ఆయన అన్నారు. బెట్టింగ్ లను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొద్దామని తెలిపారు. మనం తీసుకునే నిర్ణయాలు ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ ను పూర్తిగా అరికట్టేలా ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో నేరాలు తగ్గినప్పటికీ... ఆర్థిక నేరాలు పెరిగాయని చంద్రబాబు చెప్పారు. గంజాయి సాగు కూడా తగ్గిందని తెలిపారు. నేరస్తులు చాలా తెలివిగా ఉంటారని... సాక్ష్యాలు దొరకకుండా మాయం చేస్తారని చెప్పారు. నేరస్తుల్లో కొందరు పారిపోతారని.... మరికొందరు నేరాన్ని పక్క వ్యక్తులపై తోసేస్తారని... వైఎస్ వివేకా హత్య కేసు దీనికి ఉదాహరణ అని అన్నారు. నేరాలను తగ్గించేందుకు పోలీసులు టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. నేరాలకు సంబంధించి ఫోరెన్సిక్ ఎవిడెన్స్ సేకరణలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మావోయిస్టుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రజల సహకారం కూడా తీసుకోవాలని చెప్పారు.

## ఉప ఎన్నికలపై కోర్టు నిర్ణయిస్తుంది, రేవంత్ సీఎంలా వ్యవహరించాలి: కేటీఆర్

తెలంగాణలో ఉప ఎన్నికలు నిర్వహించాలా వద్దా అనే అంశం కోర్టు పరిధిలో ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉప ఎన్నికలు ఉండబోవని చేసిన ప్రకటనపై ఆయన స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను విస్మరిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభ వేదికగా తీర్పు వెల్లడించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కోర్టుల్లోని అంశాలపై వ్యాఖ్యలు చేయకూడదనే నిబంధనలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తనను తాను నిబంధనలకు అతీతంగా భావిస్తున్నారని, సుప్రీంకోర్టు కంటే ఎక్కువ అనుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలిని న్యాయస్థానాల దృష్టికి తీసుకువెళతామని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తన బాధ్యతలను గుర్తించి, పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఉప ఎన్నికల నిర్వహణ అంశం కోర్టు నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.



## రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ అప్పులపాలు చేసిందన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

పీసీసీ పదవిని రేవంత్ రెడ్డి రూ. 50 కోట్లకు కొన్నాడని కోమటిరెడ్డి చెప్పారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే మీరు ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారని... లేకపోతే నిన్నటి నుంచి ఒక లెక్క, ఈరోజు నుంచి మరో లెక్క అన్నట్టుగా ఉండేదని చెప్పారు.  బీఆర్ఎస్ హయాంలో ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. ప్రతిపక్షమే లేకుండా చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు తమకు నీతులు చెబుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ కు నాయకుడే లేడని... అసెంబ్లీకి రావడమే మానేశారని ఎద్దేవా చేశారు.  బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని కోమటిరెడ్డి విమర్శించారు. అప్పుడు సభలో మేము ఆరుగురం ఉన్నప్పుడు తమ గొంతు నొక్కారని... సభ మీ సొంతమా? అని మండిపడ్డారు. అధికారం లేకపోయేసరికి బీఆర్ఎస్ నేతలు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ గురించి మాట్లాడటం కంటే... ఆ సమయాన్ని ప్రజల కోసం కేటాయిస్తే బాగుంటుందని చెప్పారు.

## మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కీలక ప్రకటన

కూడా రెండు రోజుల క్రితం పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక అవరోధమని, దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

# యూపీఐ సేవల్లో అంతరాయం

### దేశవ్యాప్తంగా కొన్ని గంటలపాటు నిలిచిన లావాదేవీలు

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి దాదాపు రాత్రి 8.30 గంటల దాకా యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సర్వర్ డౌన్ కావడంతో చెల్లింపులు జరగక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిరాక్స్ దుకాణాల్లో రూ.2 చెల్లించడానికి సైతం ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి పేమెంట్ యాప్స్‌పై ఆధారపడుతూ, వాటికి అలవాటుపడిపోయిన ప్రజలు.. కొంతసేపు అవి పనిచేయకపోవడంతో డబ్బుల కోసం ఏటీఎంల వద్దకు పరుగులు తీశారు. కొవిడ్ సమయంలో పెరగడం మొదలైన యూపీఐ చెల్లింపులు ఆ తర్వాత కాలంలో బాగా ఊపందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మెజారిటీ ప్రాంతాల్లో ప్రజలు దాదాపు 90 శాతం చెల్లింపులు పేమెంట్ యాప్స్ ద్వారానే చేస్తున్నారు. అంతటి కీలకమైన యూపీఐ సేవలకు అంతరాయం.. అందునా వ్యాపారాలు జోరుగా సాగే సాయంత్రం సమయంలో కలగడంతో.. హోటళ్లు, కిరాణాషాపులు, షాపింగ్ మాల్స్, చిరువ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యపై సామాజిక మాధ్యమాల ద్వారా పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు. దీంతో ఎక్స్‌లో ‘యూపీఐడౌన్’ అనే హ్యాష్ ట్యాగ్ వైరల్ అయ్యింది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం రాత్రి 7.40 గంటల సమయంలో




ఫిర్యాదులు వెల్లువెత్తాయి.అయితే.. ఈ సమస్యను పరిష్కరించామని, సేవల్లో అంతరాయానికి చింతిస్తున్నామని ఎన్‌పీసీఐ బుధవారం రాత్రి 8.42 గంటల సమయంలో ఎక్స్ ద్వారా తెలిపింది.

## కారంపూడి ఎంపీటీసీలు సజవుగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ శాఖ పూర్తి రక్షణ కల్పించాలి

### పోలీస్ శాఖను ఆదేశించిన ఏ.పి హైకోర్టు

జన సముద్రం న్యూస్ కారంపూడి మార్చి 26.

కారంపూడి ఉపఎంపీపి ఎన్నిక సజావుగా జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ తొమ్మిది మంది ఎంపీటీసీలు హైకోర్ట్ ను ఆశ్రాయించారు. పిటిషనర్లు ఉపఎంపీపి ఎన్నికలలో తమకు స్పష్టమైన బలం ఉందని దీనిని అడ్డుకునే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని మాకు ఓటు హక్కు వినియోగించుకునేలా రక్షణ కల్పించాలని పిటిషనర్లు పిటిషన్ లో పొందుపరిచారు. ఈ పిటిషన్ పై ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్ట్ జడ్జి ఎన్. హరినాధ్ ఉపఎంపీపి ఎన్నికలలో సభ్యులు ఓటు హక్కు వినియోగించుకునేలా హెూంశాఖ వారికీ పూర్తి రక్షణ కల్పించాలని గురజాల డిఎస్పీని హైకోర్ట్ ఆదేశించింది. ఎన్నికలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించాలని అధికారులను హైకోర్ట్ ఆదేశించింది. ఎంపీటీసీలు ప్రయాణించే వాహనం నెంబర్ ను పోలిస్ శాఖకు తెలియపరిస్తే వారికీ పూర్తి రక్షణతో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని పోలిస్ శాఖను హైకోర్టు ఆదేశించింది.




## నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఓక్ బ్రిడ్జి స్కూల్ విద్యార్థిని షేక్ రెహానా.

### ఉపాధ్యాయుల బోధన కృషిని అభినందించిన ప్రిన్సిపల్ కే.చలమారెడ్డి.

జనసముద్రం న్యూస్ మాచర్ల మార్చి 26.మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో వెనుకబడిన పల్నాడు ప్రాంతం విద్యార్థులు, దేశ ప్రతిష్ట చెందిన నవోదయ విద్యాసంస్థలో ప్రవేశ పొందటం, వారికి శిక్షణ ఇచ్చిన ఓక్ బ్రిడ్జి స్కూల్ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని, విద్యాసంస్థల చైర్మన్ కొమ్మారెడ్డి చలమారెడ్డి అన్నారు. పట్టణంలోని ఓక్ బ్రిడ్జి స్కూల్ విద్యార్థి షేక్ రెహనా నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు పొందిన వారిని అభినందించి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విద్యను ఉచితంగా అందిస్తారని, దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ఒకచోటకు చేర్చి విబిన్నభాష వర్గాలను అనుసంధానం చేసి బోధన అందిస్తాయి అన్నారు. అధిక సౌకర్యాల మధ్య జాతీయ సమైకృత ను ప్రోత్సహించడం, సామాజిక భావనను సుసంపన్నను చేయటం నవోదయ విద్యాసంస్థల లక్షణమని చెప్పారు. ఇటువంటి సంస్థలలో సీటు పొందటం, వారికి శిక్షణ అందించిన ఉపాధ్యాయుల బోధన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ షేక్ థరియావలి, వైస్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, పల్నాడు జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ షేక్ నాగర్ వలీ, ఉపాధ్యాయులు రాజేశ్వరి, శ్రీనివాసరావు, అనుపమ, కవిత తదితరులు పాల్గొన్నారు.



## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, మార్చి 26, మాచర్ల, వెల్దుర్తి.

ప్రముఖ న్యూరో సర్జన్, గుంటూరు బ్రింద న్యూరో కేర్ హాస్పటల్స్ అధినేత డా.భవనం హనుమ శ్రీనివాసరెడ్డి తండ్రి కీఎఎ శేఎఎ డా.భవనం ఆంజనేయ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించి, నివాళులర్పించడం జరిగింది.



## ఈనెల 31వ తేదీకి ముందుగానే రేషన్ లబ్దిదారులు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ సూరజ్

పల్నాటి బ్యూరో జన సముద్రం న్యూస్, మార్చి 26.

పల్నాడు జిల్లాబీఈనెల 31వ తేదీకి ముందుగానే రేషన్ లబ్దిదారులు ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందని,సదరు ఈకేవైసీ ప్రక్రియను లబ్ధిదారులతో సత్వరమే పూర్తి చేయించవలసినదిగా జిల్లాలోని అందరూ పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ల ను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ఆదేశించారు.ఈ ప్రక్రియను నూటికి 100 శాతం పూర్తి చేయాలని సూచనలు చేయాలన్నారు. దీనిని అమలు చేసేందుకు అనేక పద్ధతులు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లో ,రేషన్ షాపులలో డీలర్ వద్ద ఉన్న ఈ-పాస్ పరికరాలు ద్వారా, మొబైల్ యాప్ ద్వారా ఈకేవైసీ అప్డేట్ చేసుకోవచ్చునన్నారు.5 సంవత్సరాల లోపు పిల్లలు మినహా, మిగిలిన లబ్దిదారులు ఈకేవైసీ ప్రక్రియను తక్షణమేపూర్తి చేయాలన్నారు. ఇది ముఖ్యంగా రేషన్ పంపిణీ వ్యవస్థను సక్రమమగా అమలుచేయడానికి, అక్రమ వినియోగాన్ని నివారించడానికి ఉపయోగపడుతుందన్నారు.

## పోలవరం ముఖ్యమంత్రి.పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా భద్రత తదితర అంశాలపై ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ సమీక్ష నిర్వహించి, సిబ్బందికి కఠిన మార్గదర్శకాలు జారీ. చేశారు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చ్ 26 పోలవరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సీఎం పర్యటన నేపథ్యంలోఎలాంటిఅవాంఛనీయ ఘటనలు జరగకుండా, భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీస్ బలగాలను దిశా నిర్దేశంచేశారు.ముఖ్యంగా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టి, అన్ని ప్రాముఖ్యమైన ప్రాంతాలను నిశితంగా గమనించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ముఖ్యమైన మార్గాలు, సభా ప్రాంగణం, ప్రజా సమూహాల వద్ద డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టి రియల్ టైమ్ మానిటరింగ్చేయడం.పర్యటన జరగబోయే ప్రదేశాల్లో విభిన్న విభాగాల పోలీసు బలగాలను మోహరించడంతో పాటు, స్ట్రైక్ ఫోర్స్ మరియు క్విక్ రియాక్షన్ టీమ్‌లను సిద్ధంగా ఉంచడం.ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణించే ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయడం, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించేందుకు చర్యలు తీసుకోవడం.పోలీస్, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక, ట్రాన్స్‌పోర్ట్, ఇతర సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పర్యటనను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించడం. బహిరంగ ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను వినియోగించి, నిరంతరం నిఘా పెట్టడం.ముఖ్యమైన మార్గాలలో ప్రత్యేక కమాండో బృందాలనునియమించడం.ఎటువంటి అప్రమత్తమైన పరిస్థితులకు తక్షణమే స్పందించేందుకు క్విక్ రియాక్షన్ టీమ్‌లను అందుబాటులో ఉంచడం.ఈ భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందిస్తూ, ముఖ్యమంత్రి పర్యటనను ప్రమాదరహితంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన కొరకు 02 అదనపు ఎస్పీలు, డీఎస్పీలు 14 మంది ఇన్స్పెక్టర్లు, 25 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, ఏఎస్ఐ/ మరియు మహిళ ఏఎస్సైలు 15 మంది హెడ్



కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్/మహిళా అడ్వాన్స్ కానిస్టేబుల్ 82 మంది, పోలీస్ కానిస్టేబుల్స్ 169 మంది మహిళా కానిస్టేబుళ్లు 31 మంది, హెూంగార్డ్స్ 113 మంది సిబ్బంది మరియు 65 మంది స్పెషల్ పార్టీ సిబ్బందిని మరియు ఇతర జిల్లా ల సిబ్బంది ఈ బందోబస్తులో వినియోగిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు శ్రీ ఎన్ సూర్య చంద్రరావు ఎన్.ఎస్.ఎస్.శేఖర్ ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు డిఎస్పీలు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర డిటిసి డిఎస్పీ ప్రసాద్ రావు ఏ ఆర్ డి ఎస్ పి చంద్రశేఖర్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఏ ఆర్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా గ్రీవెన్స్ కి అపూర్వ స్పందన

### ప్రజా సమస్యల పరిష్కారం కై కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

### పుట్టపర్తి ప్రజా గ్రీవెన్స్ లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, మార్చి 26:-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది ప్రజా ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 మాసాలలోని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగిస్తుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసం జరగడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఆర్థిక లోటు బడ్జెట్ తో ముందుకు సాగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదు పరిపాలన దక్షకుడు కావడంవల్ల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ఈ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం,పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే రాష్ట్రం కొంత వరకు మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు అందేనీవాకుల ద్వారా కృష్ణాజిల్లాలో తీసుకొచ్చి నింపితే ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని



వెల్లడించారు.ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.అంతే కాకుండా నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో త్రాగునీటికి ఎటువంటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపడతామని తెలియజేశారు.వీటిని సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారినీ ఒప్పించి ప్రభుత్వం ద్వారా సాధిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుక్క పట్నం, కొత్తచెరువు,పుట్టపర్తి మండల తహసీల్దార్లు ఎంపీడీవోలు పిఆర్ ఆర్డబ్ల్యూఎస్ హెల్త్ పోలీస్ ఇరిగేషన్ వ్యవసాయ శాఖ హర్టికల్చర్,ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పకృతివ్యవసాయంప్రోత్సహిస్తున్నాం

### తలసరి ఆదాయం పెంచే దిశగా చర్యలు

### జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నాం

### శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 26:జిల్లాలలో 15% ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా జిల్లా ప్రగతి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరు టీఎస్ చేతన్ తెలిపారు.బుధవారం విజయవాడ సచివాలయం నందు జిల్లా కలెక్టర్ల సదస్సు-2వ రోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం కింద 5,000 హెక్టర్ల కింద రైతుల పంటలు పండించడానికి ఆమోదం తెలిపి ఉన్నారని పేర్కొన్నారు.10 వేల హెక్టార్లలో తృణధాన్యాలు మరియు రాగి పంటలు పండించడానికి చర్యలు చేపడుతున్నాము, అదనపు విస్తీర్ణం ద్వారా రైతులకు మునగ,మరియు గిర్ల సిడియో పై ప్రాధాన్యత ఇస్తూ ఏ గ్రేడ్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు చేపడుతున్నామని 13.57 శాతం వృద్ధిరేటుగా అమలు చేయుచున్నామని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల ద్వారా 18.65 శాతం వృద్ధిరేటు సాధించడం జరిగిందని తెలిపారు.అయితే ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్,హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే విధంగా ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు.హిందూపూర్



జోను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు.సిబిఆర్ రిజర్వాయర్ మరియు గొల్లపల్లి రిజర్వాయర్ లో కొత్త చేపల విత్తన క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.లైవ్ స్టాక్ యూనిట్లను పెంచి,పశు గ్రాసాన్ని 350 హెక్టార్ల వరకు విస్తరించాలని, సీజనల్ వ్యాధులను నిరోధించడానికి సాంకేతికతను వినియోగిస్తూ పాలు,గుడ్లు ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక రూపొందించామని వివరించారు.అదే విధంగా మత్స్య,ఉత్తమ,నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేసి, ప్రభుత్వ చేపల ఫారంలను బలోపేతంచేయడానికి, ఎప్పటికప్పుడు వ్యాధులను తనిఖీలు చేయడానికి ఆక్వా ల్యాబ్ ఏర్పాటుకు చర్యలుతీసు కుంటున్నట్లు తెలిపారు.దీనివలన జిల్లాలో 3 వేల మంది మత్స్యకారులకు లబ్దిజరుగుతుందని, జిల్లాలో మైనింగ్ మరియు క్వారీ ఇంగ్ ద్వారా జిల్లాకు అదనపు ఆదాయం చేకూర్చడం జరిగిందని వివరించారు.ప్రధానమైన15 రంగాలలో 15 శాతం వృద్ధి రెట్టు లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.100 శాతం భూ సేకరణ పూర్తి చేసి రైల్వే వారికి భూమి




అప్పగించడం జరిగిందని తెలిపారు.ఈ ఏడాదిలో నవంబర్ మాసంలో జరగనున్న శ్రీ సత్య సాయి జయంతి ఉత్సవాలకు పటిష్టంగా నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతితో చర్యలు చేపడతామని వివరించారు.ఎన్.హెచ్ 42 లోని ముదిగుబ్బ నుండి కదిరి సెక్షన్ వరకు రూ.427.26 కోట్ల అంచనా తో 21.10 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్ల రహదారి పనులు అభివృద్ధి చేయుచున్నామని పేర్కొన్నారు,కియా అనుబంధ సంస్థల ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ ఉండదని తెలిపారు,పాలసముద్రం నందు నాసిన్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు,కదిరి,మడకశిర, పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు,ఎన్ పి కుంట, కదిరి, సోలార్ విద్యుత్తుకు అధిక అధిక ప్రాధాన్యత ఇచ్చుచున్నామని పేర్కొన్నారు,పెనుగొండ, మడకశిర, లేపాక్షి,కదిరి, పుట్టపర్తి టూరిజం సర్క్యూట్ ద్వారా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు చేతుల మీదుగా ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం



లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ మర్చి 26 లక్కిరెడ్డిపల్లి మండలంలో గాండ్లపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం గౌరవ మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు చేతుల మీదుగా ప్రకృతి వ్యవసాయంలో కేంద్రం ప్రారంభించడం, పలు రకాలు విత్తనాల కిట్స్ తయారుచేసి రమేష్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది రమేష్ బాబు మాట్లాడుతూ ఈ కిట్టు వల్ల లాభం ప్రధాన పంట పెట్టేముందు పలురకాల విత్తనాలు చల్లుకుంటే ప్రధాన దిగుబడి పెరుగుతుంది పురుగులు తెగుళ్లు రాకుండా నివారించవచ్చు, నేల సారవంతం పెరుగుతుంది అలాగే నేలలో తే మశాతం పట్టి ఉంచే గుణం అనేది పెరుగుతుంది 365 రోజులు భూమిని కప్పి ఉంచవచ్చు నేలలోపోషకాలు సూక్ష్మ పోషకాలు నేలకు అందించవచ్చుముఖ్యంగా మామీడి తోటల్లో పూత నిలబడడం లేదు మామిడి తోటల్లో నవధాన్య విత్తనాలు చల్లడం వలన పూత పిందెలు నిలబడే దానికి



నమస్కారం ఉంటుంది కాబట్టి నేల ఆరోగ్యంగా ఉండాలి అంటే ఈ నవధాన్య సాగు అనేది చాలా మంచిది కాబట్టి ప్రతి రైతు పలు రకాల విత్తనాలు సాగు చేయాలని కోరుకుంటున్నాము ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో ఘనజీవామృతం ద్రవ జీవామృతం కషాయాలు బ్రహ్మాస్త్రం నీమాస్త్రం అన్నీ కూడా రైతులుకు అందుబాటులో పెట్టడం జరిగింది కావున ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రానికి వచ్చి కషాయాలు ఘనజీవామృతం ద్రవజీవామృతం, పలురకాల విత్తనాల కిట్లు అందుబాటులో కలవు వాటికి తగిన రేటు నిర్ణయించడం కూడా జరిగింది కావున రైతులు వచ్చి తీసుకొని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లాలని కోరుకుంటున్నాను మండలానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మోడల్ మేకర్ సరస్వతి మండల యూనిట్ ఇంచార్జ్ గంగిరెడ్డిఐ సి ర్ పి లు:-గణేష్, అంజనమ్మ, ధనలక్ష్మి, రాధ, కనకమ్మా,వీరారెడ్డి, రైతులు హాజరు కావడం జరిగింది



## నాగిరెడ్డి గూడెం లో నాటు సారాయి స్థావరాలు పై ఎక్స్ఛేంజి వారు దాడులు

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 26డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ), ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా ఊరు శివారు అటవీ ప్రాంతంలో మొత్తం (1) కేసులలో ఇస్లావతు బాలాజీ, ను అదుపు లోకి తీసుకొని అతనికి సంభందించిన ప్లాస్టిక్ డ్రమ్ము లలో నిల్వ ఉంచిన (400) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి అతని పై కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ.కె.బొగేశ్వర రావు,ఇస్తఫ్ ఎస్.ఐ.ఎండ్ ఆరీఫ్ మరియు స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్, జె .జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

## బైక్ ను ఢీ కొట్టిన డిసిఎం వాహనం ఇరువురు మృతి



జనసముద్రంన్యూస్, మార్చి 26, మాచర్ల. ద్విచక్ర వాహనాన్ని డిసిఎం వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ద్విచక్రవాహనం పై ప్రయాణిస్తున్న ఆర్మీ జవానుతో పాటు జూనియర్ లైన్ మెన్ మృతి చెందిన సంఘటన మాచర్ల మండలం కొత్తపల్లి జంక్షన్ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం నారాయణపల్లి గ్రామానికి చెందిన ఎస్.ఇంద్రసేనారెడ్డి న్యూఢిల్లీ లోని ఆర్మీ జవాన్ గా విధులు నిర్వహిస్తున్నారు. నెల రోజుల క్రితం ఇంద్రసేనారెడ్డి సెలవు పై సొంత ఊరుకి వచ్చాడు. మంగళవారం తన స్నేహితుడైన మార్కాపురం మండలం మిట్టమీదపల్లి గ్రామానికి చెందిన జూనియర్ లైన్ మెన్ భవనమ్ కాసిరెడ్డి తో కలిసి నాగార్జున సాగర్ లోని బంధువుల ఇంటికి వచ్చాడు. రాత్రి 10:30 గంటలకు తిరుగు ప్రయాణం అయ్యారు. మాచర్ల పట్టణ శివారు లోని కొత్తపల్లి జంక్షన్ సమీపం వద్దకు రాగానే సాగర్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం బైక్ ను ఢీ కొట్టింది. దీనితో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇంద్రసేనారెడ్డి కి తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ తన సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. అనంతరం తీవ్ర గాయాలైన కాసిరెడ్డి ని అంబులెన్స్ లో నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో కాసిరెడ్డి మృతి చెందాడు. మృతులు ఇద్దరికీ వివాహం కాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షఫీ తెలిపారు.



## మండాది గ్రామంలో చలివేంద్రం ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్

వెల్దుర్తి ,మార్చి 26, జనసముద్రం న్యూస్ .

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో గ్రామ సర్పంచ్ పులి ఓబుల్ రెడ్డి వారి తండ్రి గారి జ్ఞాపకార్థంగా వేసవి తాపాన్ని తీర్చేందుకు గ్రామస్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మినరల్ వాటర్ చల్లగా ఉండేట్లు ఉదయం 6 గంటల సమయం నుండి రాత్రి 10 గంటల 30 నిమిషాల వరకు మంచినీటిని గ్రామ ప్రజలకు అలాగే పొరుగు ఊరు ప్రయాణం చేసే ప్రయాణికుల కోసం వారి దాహం తీర్చేందుకు బస్టాండ్ సెంటర్ ఆవరణలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అని మండాది గ్రామ పెద్దలు అంటున్నారు. అలాగే ఇలాంటి గొప్ప పనులు చేయాలంటే మంచి మనసు ఉండాలని గ్రామ ప్రజల మంచి చెడు విషయాలను దృష్టిలో ఉంచుకొని పనిచేయడం మంచి విషయం అని గ్రామస్తులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండాది గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం పోలవరం రాక

### ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేస్తా

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి (మార్చి 26): రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 27వ తేదీ గురువారం ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించేందుకు పోలవరం విచ్చేయుచున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు తాడేపల్లి నుండి హెలికాప్టర్ లో బయలుదేరి, 10. 45 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ కు చేరుకుంటారు. అనంతరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుండి ప్రాజెక్ట్ నిర్మాణాలను పరిశీలిస్తారు. అనంతరం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం 3. 10 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ లోని హెలిపాడ్ కు చేరుకొని హెలికాప్టర్ ద్వారా తాడేపల్లి బయలుదేరి వెళతారు.

# ప్రకృతి వ్యవసాయంతో.... నవధాన్యాల సేద్యం



ఓ డి చెరువు, జన సముద్రం న్యూస్, మార్చి 26:-కదిరి డివిజన్ ఒడిసి మండలం డబురువారిపల్లి గ్రామం నాయనకోట తండా యూనిట్. శ్రీ సత్య సాయి జిల్లా డీపీఎం సార్ లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు ఎన్ ఎఫ్ ఏ దామోదర రెడ్డి సమక్షం లో 5 రకాల ప్రధాన పంటలు.20 రకాల జీవన వైద్య పంటల విత్తనాలు ను బీజామృతం తొ విత్తనశుద్ధి చేసి పీ.ఎమ్. డి.ఎస్ పద్ధతి గురించి ఎన్ ఎఫ్ ఏ దామోదర రెడ్డి తెలియజేస్తూ,అనుములు, కంది,సజ్జ,గోరుచిక్కుడు, ఆముదం తో పాటు 20రకాల జీవన పంట విత్తనాలు ను కలిపి పొలం లో వేయడం జరిగింది.వేసవి లో భూమి తాపాన్ని తట్టుకొని ప్రధాన పంటకు కావలసిన పోషకాలను వీటితో పాటు అధిక శాంద్రత ఉండడము వలన కలుపు నివారణ భూమి సల్లబడడం,అకాల వర్షాల కు నెలపై పొర కోల్పోకుండా ఉండడం నీటిని ఒడిసి పట్టుకోవడం జరుగుతుంది. మరియు యూనిట్ ఇంచార్జ్ జంపాల సుధాకర్ మాట్లాడుతూ 25 రకాల పంటల నుండి ఆకుకూరలు పంటల నుండి ఆదాయం తీసుకోవచు తర్వాత ప్రధాన పంటకు ముందు కలియ దున్న వచ్చు లేదా పశువులు కు గడ్డిగా వాడుకొచ్చు.ఇలా చేయడం వల్ల సేంద్రియ ఎరువు అధిక మొత్తం లో అందడంతో పాటు సేంద్రియ కార్బణం కూడా పెరుగుతుంది. అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎఫ్ ఏ దామోదర్ రెడ్డి,ఎమ్ టీ చలపతి,మండల ఇంచార్జి సుధాకర్,ఎన్ ఎఫ్ ఐ ప్రియాంక,సూర్య,కళ, ఐసీ ఆర్ పి ఎస్ వెంకటేష్,గోవిందు నాయక్,రవీంద్ర నాయక్ పాల్గొనడం జరిగింది.

# పుట్టపర్తిలో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 26:-ముస్లింల పవిత్ర పండగైన రంజాన్ వేడుకల సందర్భంగా ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం సాయంత్రం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనులపల్లి గణేష్ సర్కిల్లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం షాదీ మహల్ లో ప్రభుత్వం తరపున ఇచ్చారు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ముస్లిం సోదరులు ఉపాస దీక్షను అక్కడే వినిపింపజేసి ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుట్టపర్తి శాసనసభ్యుల పల్లె సింధూర రెడ్డి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన ప్రభుత్వం తరపున ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొనడం తమ అదృష్టమన్నారు.రంజాన్ మాసమంతా కఠోర ఉపాస దీక్షలో ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేస్తున్నందుకు తాము ఎంతో సంతోషిస్తు న్నామన్నారు. రంజాన్ తో పాటు హిందువులకు అత్యంత పవిత్రమైన ఉగాది పండుగ ఒకేసారి వస్తుండడంతో ముస్లిం సోదరులు హిందూ సోదరులు ఇరువురు కలిపి శాంతియుత వాతావరణం లో పండగ జరుపుకుందామన్నారు.ప్రతిముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి,ఆర్ డి ఓ సువర్ణ,మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ,సయ్యద్, అబ్దుల్,రఫీ,అల్లా ప్రకాష్ పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి డిండి చేయూత టీం ఆర్థిక సాయం

జనసముద్రం న్యూస్ మార్చి 26: డిండి :-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని కొందరు డిండి యువత చేయూత అనే నినాదంతో గ్రామంలో ఎవరు మరణించిన కుల,మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృధ సంకల్పంతో మృతుల కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక సాయం చేస్తున్నారు.మండల కేంద్రానికి చెందిన చింతపల్లి మరియమ్మ మంగళవారం మరణించడం జరిగింది.ఈ సందర్భంగా యువత చేయూత టీంలోని 18 మంది సభ్యుల ఆర్థిక సహకారంతో టీం సభ్యులైనటువంటి బొల్లె శైలేష్,ఏటి కృష్ణ,మునగపాటి శ్రీను,పున్న దినేష్,బాధమోని శ్రీనివాస్ గౌడ్,కొమ్ము ప్రవీణ్, ప్రేమయ్య లు బుధవారం మరియమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,10,000 /- రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పై హర్షం వ్యక్తం

### ఎమ్మార్పీఎస్ గోకవరం మండల సమాచార కన్వీనర్:పెరవలి శ్యామల రావు

గోకవరం జనసముద్రం న్యూస్ మార్చి 26:

ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల ఎమ్మార్పీఎస్ గోకవరంమాజీ టౌన్ వైస్ ప్రసిడెంట్,గోకవరం మండల సమాచార కన్వీనర్ పెరవలి శ్యామ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం గోకవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ వర్గీకరణ పోరాట యోధుడు గత 20 సంవత్సరాలుగా ఆమోదం పొందకుండా పెండింగ్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి యొక్క సమిష్టి కృషివల్ల బిల్లు ఆమోదం పొందడం పట్ల ఎమ్మార్పీఎస్ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆయా జిల్లాల జనాభా ప్రాతిపదికన అమలు చేయడం జరుగుతుందన్నారు. కుటమి ప్రభుత్వంలో వర్గీకరణ ఒక యూనిట్ గా విభజన చేయడం హర్షనీయం అన్నారు. వర్గీకరణ బిల్లు వల్ల ఎస్సీల్లోని అన్ని ఉప కులాల వారి అందరికీ లబ్ది చేకూరుతుందన్నారు . అంబేద్కర్ ఆశయాలు సాధనకు రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఎంతగానో తోడ్పడుతుందన్నారు.



## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఆహ్వానం

### -ఆహ్వాన పత్రికను అందజేసిన విగ్రహ కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.26) జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన విగ్రహ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య,మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు,పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి,నీల ఓం ప్రకాష్ గౌడ్,జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ మరియు దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ,ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ,మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు,ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ,తదితరులు పాల్గొన్నారు.



## సిహెచ్ పోతేపల్లి లో జరిగిన బహిరంగ సిలువ మార్గం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 26

మండలంలోని సిహెచ్ పోతేపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామంలోని పురవీధుల్లో బహిరంగ సిలువ మార్గాన్ని రాళ్లకుంట విచారణ గురువులు ఇ జీవరత్నం ఆధ్వర్యంలో ఆధ్యాత్మికంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫాదర్ మాట్లాడుతు మానవాళి పాప పరిహారార్ధమే ఏసుప్రభు పరలోకాన్ని వీడి భూమి మీదకు వచ్చి సిలువ ను మోసి తన రక్తం చిందించి ప్రాణాలు సమర్పించారని సందేశాన్ని ఇచ్చారు.అలాగే ప్రజలు ఈ 40 రోజులు ఉపవాస దీక్షలతో అనుదినము క్రీస్తు సిలువ శ్రమలలో పాలు పంచుకొని దైవకార్యాలు, దాన ధర్మలు చెయ్యాలని ప్రజలు కు దైవ సందేశం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపదేసులు,సంఘ పెద్దలు,మరియదళ స్త్రీలు,మద్దులగూడెం, కోడిగూడెం, వెంకటకృష్ణ పురం, దొరసానిపాడు,సాయన్నపాలెం గ్రామాల నుండి దీక్ష సహోదరులు తదితరులు పాల్గొనడం.

## న్యూ ఇండియా విద్యార్థి నవోదయకి ఎంపిక.

## హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ కోటిన లవకుమార్.



గోకవరం. జన సముద్రం న్యూస్ మార్చి 26

గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో న్యూ ఇండియా పబ్లిక్ స్కూల్ విద్యార్థి మరియు న్యూ ఇండియా పబ్లిక్ స్కూల్ కరస్పాడెంట్ కరణం సూరిబాబు తనయుడు న్యూ ఇండియా పబ్లిక్ స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న షణ్ము శ్రీ జయ్,నవోదయ విద్యాలయానికి 6 వ తరగతి ప్రవేశ్ పరీక్షల్లో ఉత్తర్లత్ సాధించానారని న్యూ ఇండియా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కోటిన లవకుమార్, తెలిపారు.ఈ సందర్భంగా న్యూ ఇండియా కరెస్పారెంట్ కరణం సూరిబాబు మాట్లాడుతూ తమ కుమారుడు కరణం షణ్ము శ్రీ జయ్, న్యూ ఇండియా పబ్లిక్ స్కూల్లో ఐదో తరగతి చదువుతూ నవోదయ విద్యాలయా పరీక్షలలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ క్రమంలో తమ కుమారుడికి గోకవరం మండలం తరపున ఖమ్మం జిల్లా భద్రాచలం ఎటపాక నవోదయాలో సీటు రావడం చాలా సంతోషంగా ఉందని కరణం సూరిబాబు తెలిపారు.

## భద్రాద్రి కప్ ఫౌండర్ఎన్. ఎస్. కే మోహన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్న, మిత్రులు, క్రికెట్ ప్రేమికులు

జన సముద్రం న్యూస్ మార్చి 26 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం



భద్రాద్రి కప్ ఫౌండర్, ఆంధ్ర బ్యాంకు పూర్వక్యాషియర్, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు శ్రీ ఎన్ ఎస్ కే మోహన్ గారు అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మృతి చెందారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని ఎన్ ఎస్ కే మిత్రులు, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు తెలిపారు. భద్రాచలం ఏజెన్సీలో క్రికెట్ అభివృద్ధికి శ్రీ ఎన్ ఎస్ కే మోహన్ గారు చేసిన సేవలు చిరస్మరణీయం. ఎంతోమంది క్రికెట్ క్రీడాకారులను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కింది. ఎన్ ఎస్ కే మోహన్ గారి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియజేస్తూమోహన్ ఆత్మకు శాంతిని కలిగించాలని భగవంతుని ప్రార్థి స్తున్నట్లు ఎన్ ఎస్ కే మిత్రులు తెలియజేశారు

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 27

కూకట్పల్లి నియోజకవర్గం లోని పలు సమస్యల పరిష్కారానికి సత్వరం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీ లోని ఆయన ఛాంబర్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నూతన రోడ్ల నిర్మాణం, మురుగునీటి వ్యవస్థ, తాగునీటి నూతన పైప్ లైన్ ల నిర్మాణం, పార్కులు, స్మశాన వాటికల నిర్మాణం (మిగిలిన పనులకు) సుమారుగా 25-30 కోట్ల రూపాయల నిధులను సత్వరం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా కూకట్పల్లి మండలం పరిధిలోని హైదర్ నగర్ గ్రామం సర్వే నెంబర్ 145,163 లలో నిర్మాణ అనుమతులను నిలిపివేసి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దశాబ్దాల కాలంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా గానీ ప్రభుత్వపరమైన అన్ని అనుమతులను జారీ చేశారని, ఇటీవల కాలంలో అకస్మాత్తుగా నిర్మాణ అనుమతులను నిలిపివేశారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులపై, రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులపై నెపం వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం వివరించారు. అదేవిధంగా జేఎన్టీయూ వెనుక ఉన్న సాయి నగర్ కాలనీ వాసుల ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలని, 2014 కు ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు డబ్బులు చెల్లించేందుకు కాలనీ వాసులు సిద్ధంగా ఉన్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. అన్ని విషయాలను వివరంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి వినతి పత్రాలను సంబంధిత అధికారులకు పంపిస్తానని త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.



## భద్రాచలంలో ఘోర ప్రమాదం కుప్పకూలిన 6 అంతస్తుల భవనం.

**ఆరుగురు దుర్మరణం చెందినట్టు సమాచారం..**

**ఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

జన సముద్రం న్యూస్ మార్చి 26 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

భద్రాచలం పట్టణంలో సూపర్ బజార్ సెంటర్కు అతి సమీపంలో నిర్మిస్తున్న 6 అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలాటంతో ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. కూలిన ఆ భవనం క్రింద ఆరుగురు దుర్మరణం చెందినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, స్థానిక అధికారులు సంఘటన స్థలం వద్దకు వచ్చి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. దివ్య క్షేత్రం భద్రాద్రిలో రామాలయానికి సమీపంలో దేవా లయాల పేరుతో కొత్త కొత్త ఆశ్రమాలు పుట్టుకొస్తుంటే దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇది ఇలా ఉండగా గ్రామపంచాయతీ అయిన భద్రాద్రిలో అనేక అంతస్తులతో భవనాల నిర్మాణం జరుగుతుంటే సంబంధిత అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతు న్నారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారికి, గాయపడిన వారికి బిల్డింగ్ యజమానుల నుండి పెద్ద ఎత్తున సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తు లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఆఫీస్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**-బట్టుపల్లి అనురాధ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.26)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న మున్సిపల్ ఆఫీస్ ముందు జరుగు ధర్నాలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సుందరయ్య భవన్లో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పట్టణంలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలో రోడ్లు,మోరీలు,నీటి వసతి లేక ప్రజల అవస్థలు పడుతున్నారు.నిర్మాణం పూర్తయిన ఇంకా ప్రారంభానికి నోచుకోని ఇంటిగ్రేడ్ మార్కెట్ భవనం,అంబేద్కర్ భవనం అలాగే అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు.లబ్ధిదారులకు పట్టా కాయితాలు ఇచ్చారు కానీ,డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు పూర్తి కాలేదు.నిధులు శాంక్షన్ అయినా పనులు పూర్తి చేయనటువంటి అధికారుల వైఫల్యం తక్షణమే పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లను ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2,500 వెంటనే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న రేషన్ కార్డు, పెన్షన్లు,వెంటనే ఇవ్వాలని అన్నారు.పట్టణంలో నెలకొన్న సమస్యల పైన జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కల్లూరి నాగమణి,పట్టణ కమిటీ సభ్యుడు వల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.

## చెత్త సేకరణలో సమయపాలన,మైకు మోగించుట పాటించాలి

**-డిండిలో చెత్త సేకరణ టాక్టర్ మైకు మోగేదెప్పుడు.**

**-పంచాయతీ మీటింగ్లకు,పన్నుల వసూళ్లకు తప్ప చెత్త సేకరణకు మోగదా:-గ్రామ ప్రజలు**

**-వీధుల్లోకి చెత్త టాక్టర్ ఎప్పుడు వస్తుందో తెలియట్లేదు:-కాలనీవాసులు**

జనసముద్రం న్యూస్ మార్చి 26 : డిండి :-

గ్రామాలలోని పారిశుధ్యం విషయంలో గ్రామపంచాయతీ అధికారులు అలసత్వం వహించవద్దని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న నల్లగొండ జిల్లా డిండి(గుండ్లపల్లి) మండల కేంద్రమైన డిండి గ్రామపంచాయతీ మాత్రం పారిశుధ్యఅభివృద్ధి పనులకు భిన్నంగా తయారయింది.చిన్న చిన్న గ్రామ పంచాయతీలు పారిశుధ్య పనులపై ముందడుగు వేస్తుంటే మండల కేంద్రమైన డిండి మాత్రం వెనకడుగులోనే ఉందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.గ్రామంలోని ప్రజలకు,ఇంటి పనుల్లో నిమగ్నమైన మహిళలకు వీధుల్లోకి చెత్త సేకరణ టాక్టర్ వచ్చింది అని సూచించే మైకు మాత్రం గత కొంతకాలంగా మూగబోయినట్లు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెత్త సేకరణలో పంచాయతీ కార్యదర్శి సమయపాలన



పాటించడం లేదని,టాక్టర్ కు మైకు ఉన్న ఎందుకు మోగించట్లేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు.గ్రామ పంచాయతీలో జరిగే మీటింగులు,పన్నుల వసూళ్ల సమయంలో తప్ప చెత్త సేకరణ సమయంలో ఎందుకు మోగించట్లేదని కాలనీవాసులు విచారణ వ్యక్తం చేస్తున్నారు.వీధులలోకి చెత్త టాక్టర్ ఎప్పుడు వచ్చి పోతుందో తెలియట్లేదని,గృహాలలో చెత్త పేరుకు పోతుందని గృహిణులు ఆవేదన చెందుతున్నారు.చెత్త సేకరణలో సమయపాలన,టాక్టర్ మైకు మోగేటట్లు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని,ప్రధాన కూడళ్లలో చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని ప్రజలు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు.




## ఉత్తమ మోటివేషన్ స్పీకర్ ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకున్న మీసాల రాజయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.26) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:- సికింద్రాబాద్ హెరీటల్ మినేర్వా గ్రాండ్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తుల నైపుణ్యతకు సంబంధించి రెండు రోజుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ప్రెసిడెంట్ రామచంద్రుడు వైస్ ప్రెసిడెంట్ మాధవి సినిమా యాక్టర్ ప్రదీప్ పాల్గొనడం జరిగింది.ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చొల్లేరు గ్రామానికి చెందిన మీసాల రాజయ్య మోటకొండూరు మండలంలో సెయింట్ పీటర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అద్భుతంగా ప్రతిభ కనబరిచిన ఆయనకు యాక్టర్ ప్రదీప్ కుమార్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్ గా ప్రశంస పత్రం అందించారు.ఈ సందర్భంగా రాజయ్యని ప్రశంసిస్తూ ఆయన యొక్క సేవలు విద్యార్థులకు సమాజానికి చాలా అవసరం అని అదేవిధంగా తన నైపుణ్యం ద్వారా సమాజంలో అవగాహన పెంచాలని చెప్పారు.రాజయ్య యొక్క ప్రతిభ వల్ల ఆ ట్రైనింగ్ లో ఆయనకు మొదటి స్థానం రావడం గర్వకారణమని అభినందించారు.



## ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించాలి - నామినల్ చార్జ్ వసూలు చేయాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.25)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ఎల్ఆర్ఎస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువును మార్చి 31 తో ముగించకుండా ఏప్రిల్ 30 వరకు పొడిగించి నామినల్ చార్జ్ వసూలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం రోజున బీబీనగర్ తహశీల్దార్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ హరికిషన్ రావుకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వచ్చాక ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుకోవడానికి ఎల్ఆర్ఎస్ పేరుమీద 75% సామాన్య,మధ్యతరగతి ప్రజల నుండి వసూలు చేయడం అన్యాయమని అన్నారు.ఎన్నికలకు ముందు చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు.నామినల్ చార్జి పెట్టి ఏప్రిల్ 30 వరకు గడువును పొడిగిస్తే త్వరితగతిన ఎల్ఆర్ఎస్ పూర్తి అవుతుందని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,నాయకులు శ్రావణ్ కుమార్, ఎర్రోళ్ల కృష్ణ,గంటల అశోక్ కుమార్,పిట్టల సంతోష్,ప్రకాష్,పాశం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.26) జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణం హనుమాన్ వాడకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేముల కృష్ణ వివాహం ఇటీవల జరగగా అనివార్య కారణాలతో వివాహానికి హాజరు కాకపోవడంతో బుధవారం రోజున వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులని ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్,రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ జెడ్పీటీసీ బీరుమల్లయ్య,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ,పట్టణ, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఏవి.కిరణ్ కుమార్,జనగాం పాండు,రచ్చ శ్రీనివాస్ రెడ్డి,నీల ఓం ప్రకాష్ గౌడ్,పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.26) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలంలోని రైతులకు మరియు రింగ్ రోడ్డు దగ్గరలో భూములు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి కోరడం జరిగింది.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో రైతు భరోసా ఇస్తామని తెలియజేసారు.



## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందుకు హాజరైన ముఖ్య అతిథులు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 27

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో షేక్ బీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఏ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ , డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమలోనాయకులు, కార్యకర్తలు, మహిళలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నియామకం హర్షణీ యం : గొడిశాల రామనాథం.



జనసముద్రం న్యూస్, పినపాక, మార్చ్ 26.
గత పది సంవత్సరాల పరిపాలనలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థలను సర్వనాశనం చేసిందని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం విమర్శించారు. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని, ఫలితంగా వైద్యఆరోగ్యాన్ని భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే సంస్కరణ దిశగా ముందుకు సాగుతుందని, ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఏరియా ఆసుపత్రిలో గల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఏడుగురు వైద్య సిబ్బందిని మణుగూరు ఆసుపత్రికి నియమించడం సంతోషకరమన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ మణుగూరు ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. వైద్యుల నియామకం కోసం కృషిచేసిన పాయం వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ భషీరుద్దీన్, మదర్ సాహెబ్, బోడ లక్ష్మణరావు, గొగ్గల గేదరాజు, పాయం అప్పారావు పాల్గొన్నారు.ం

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలి – గోపగాని శంకర్రావు



జనసముద్రం న్యూస్,పినపాక, మార్చ్ 26.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన తెలంగాణ జన సమితిని బలోపేతం చేస్తున్నామని, పూర్తిస్థాయిలో మండల కమిటీతోపాటు గ్రామ కమిటీని నియమిస్తున్నట్లుగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో టీజేఎస్ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. డిసెంబర్ మూడో తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ రాక్షస పాలన అంతమైందని, మిత్రపక్షాలతో కలుపుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రారంభమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జిల్లాలో గల రైతు ప్రాజెక్టుల గురించి వివరించామని, పినపాక నియోజకవర్గం కరకగూడెంలో గల పులుసు బొంత ప్రాజెక్టు ను పూర్తిచేసి రైతులకు సాగునీటి సమస్య తీర్చాలని కోరినట్లు తెలిపారు. బలమైన మిత్రపక్షంగా ఉన్న తెలంగాణ జన సమితి మద్దతుతో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో పార్టీ గ్రామాల్లో బలోపేతం అవుతుంది అని, పార్టీ నిర్ణయానికి లోబడి పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధమవుతున్నట్లుగా తెలిపారు. టీజేఎస్ జిల్లా నాయకులు కొమరం కాంతారావు సారథ్యంలో మండల కమిటీలు సైతం ఏజెన్సీ ప్రాంతంలో త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి కృషిని కొనియాడారు.

# నవోదయ సీటు సాధించిన ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి



జనసముద్రం న్యూస్, పినపాక, మార్చ్ 26.
తెలంగాణ ప్రభుత్వం జనవరి లో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి సాలేంద్ర ప్రీతమ్ 6వ తరగతి కి నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం జరిగిందని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు విద్యార్థిని పాఠశాల యాజమాన్యం ,ఉపాధ్యాయులు అభినందిస్తూ సత్కరించారు.విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఎండి ఖాదర్, డైరెక్టర్లు ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి , బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించే దావతే ఇఫ్తార్ కి ముస్లిం మైనార్టీ నాయకులందరూ తరలిరావాలి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి,:
పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన పట్టణ మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశం ఈనెల 28 శు క్రవారం సాయంత్రం 6 గంటలకు స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే పవిత్ర రంజాన్ మాసం ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఇఫ్తార్ కార్యక్రమానికి మైనార్టీ నాయకులందరూ భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని అలాగే కుల మతాలకు అతీతంగా తరలిరావాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అలాగే రాష్ట్ర మైనారిటీ నాయకులు విచ్చేస్తున్నారు కావున కుల మతాలకు అతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి మజహార్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి షరీఫ్ ఎండి ఇబ్రహీం ఎండి ఆబిద్ అలీ ఎండి సలావుద్దీన్ ఎండి ఎజాజ్ ఎండి సిరాజ్ ఎండి హమీద్ ఎండి జలీల్ ఎండి అఫ్రోజ్ ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు .

# డిప్యూటీ తాసిల్దార్ కు ఫీజు రియంబర్మెంట్ విడుదల చేయాలని వినతిపత్రం



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
డిప్యూటీతాసిల్దార్‌కోట్లకళ్యాణ్ గారికి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల గురించి వినతిపత్రం అందజేసిన వారిలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ చైర్మన్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల దరిపల్లి ప్రవీణ్ కుమార్, శ్రీ నవ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ , పూల్ చంద్, జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి ఉన్నారు.

# సిరివేణి కుంట బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
నందనం నుండి సిరివేణి కుంట వెళ్లే మార్గంలో బ్రిడ్జి నిర్మాణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరై మొదలైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆగిపోయిన పనులను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాలు చేయడంతో ఇటీవల మొదలైన పనులను భువనగిరి మాజీ శాసనసభ్యులు పరిశీలించి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ కంచర్ల రామకృష్ణారెడ్డి మాజీ జడ్పిటిసి బీరు మల్లయ్య, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు , బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు జనగాం పాండు, ఏవికిరణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ జిల్లా నాయకులు ర్యకల శ్రీనివాస్, దిడ్డికడి భగత్ వెంకటేష్, మురళీ, మట్ట ధనుంజయ్, బాతుక అశోక్, కొండల్, భాస్కర్, మూలే నాగేంద్రబాబు, సతీష్, యాస సంతోష్, మోత్కుపల్లి అజయ్, జల్ఫికర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీవిశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ.





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి,మార్చ్ 26.:
భువనగిరి పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ గారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు గారు మాట్లాడుతూ హిందువుల కాల పరిమాణ తెలియజేసేదే ఈ పంచాంగం అని అన్నారు ఉగాది పండుగ తరువాత వచ్చే వర్షాకాలంలో వర్షాలు పడే కాల విధానాన్ని తెలియ చేసి పాడిపంటలు హిందువుల పండుగ కార్యక్రమాలు తెలియజేసి మానవుని రోజువారి దినచర్య పంచాంగం పై ఆధారపడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల విశ్వేశ్వరరావు జిల్లా అధ్యక్షులు ఆకారపు రమేష్ గారు గౌరవ సలహాదారులు పల్లెం కృష్ణమూర్తి దానం రామేశ్వరరావు మధు రావు శ్యాంసుందర్రావు మణిశర్మ పాదరాజు ఉమా శంకర్ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి , పట్టణ ఉపాధ్యక్షులు రామగిరి కోటేశ్వర్ శర్మ నారాయణ మణికంఠ శర్మ కార్యవర్గ సభ్యులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ సజ్జల రామకృష్ణ శర్మ పుట్టపాక భీష్మ శర్మ వేణు శర్మ నరేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సరైన అవగాహనే.. సైబర్ నేరాలకు నివారణ
## రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత



కరీంనగర్(జనసముద్రం న్యూస్)మార్చ్ 26.:
డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు రైజింగ్ సన్ యూత్ క్లబ్ మంచి కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా "సరైన అవగాహనే.. సైబర్ నేరాలకు నివారణ" అనే ప్రత్యేక పోస్టర్‌ను ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, సోషియాలజీ,ప్రిన్సిపాల్,శాతవాహనవిశ్వవిద్యాలయం విడుదల చేశారు. ఈ పోస్టర్ ద్వారా ఫిషింగ్, ఆన్‌లైన్ మోసాలు, డేటా దుర్వినియోగం, సోషల్ మీడియా మోసాలు వంటి విభిన్న సైబర్ నేరాల గురించి వివరించడం జరిగింది. అంతేకాక, వ్యక్తిగత సమాచారం రక్షించుకోవడం, ఆన్‌లైన్ మోసాలనునివారించడంవంటిముఖ్యమైన చిట్కాలను ఇందులో పొందుపరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత మాట్లాడుతూ డిజిటల్ సమాచారానికి ప్రాముఖ్యత ఇవ్వాలని, విద్యార్థులు మరియు ప్రజలు ఆన్‌లైన్‌ప్లాట్‌ఫారమ్‌లనుజాగ్రత్తగావినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా సరదా కోసం కూడా బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు. ఈజీ మనీకోసం ఆశపడి అందమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. బెట్టింగ్ నడిపేవారితో పాటూ బెట్టింగ్‌లో పాల్గొనేవారిపై నిఘా ఉంటుంది. అత్యాశతో చిక్కుల్లో పడకండని అన్నారు. మీ కంగారు, భయమే సైబర్ మోసగాళ్ల పెట్టుబడి. అపరిచితులు కాల్స్ చేసి బ్లాక్‌మెయిల్ చేసినా, బెదిరించినా అస్సలు భయపడొద్దు. సరైన అవగాహన ద్వారా సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని అన్నారు మరియు మీరు చేసే చిన్న క్లిక్‌తో భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుంది. కస్టమర్‌కేర్, వాట్సాప్ చిట్కాలు, ఈజీ మనీ కోసం కనిపించిన లింక్స్‌ను క్లిక్ చేయొద్దు. ముఖ్యంగా ఏపీకే ఫైల్స్‌తో జాగ్రత్తగా ఉండండి. ప్రభుత్వ పథకాలు, వర్క్ ఫ్రమ్ హోం వంటి ప్రకటనలకు ఆకర్షితులై లింక్ క్లిక్ చేయొద్దని సూచించారు. తదనంతరం గజ్జెల అశోక్, రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు, ఉత్తమ యువజన అవార్డు గ్రహీత మాట్లాడుతూ గత దశాబ్దా కాలంగా సైబర్ నేరాలపైన అవగాహన కల్పిస్తున్న పి.మాధవరెడ్డి, సైబర్ వారియర్ సహకారంతో శాతవాహన యూనివర్సిటీ అన్ని విభాగాలలో చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాలపైన ఆన్లైన్ జూమ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత గాయకులు గసికంటి కుమార్, బొర్రఅశ్విని,తడగొండ ప్రవీన్, జేరిపోతుల మహేష్, దుర్గంఈశ్వర్‌మరియతదితరులుపాల్గొన్నారు.

# గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫాలు పంపిణీ





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.26)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:–
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు సౌగాత్–ఈ–మోడీ క్యాంపెయిన్ లో భాగంగా 32 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలు పంపిణి చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి ఆద్వర్యంలో గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ముస్లిం సోదర సోదరీ మణులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షుల ఊటుకూరి అశోక్ గౌడ్ చేతుల మీదుగా రంజాన్ తోఫాలుపంపిణిచేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు మహమూద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు తడిసిన మల్లారెడ్డి,బిజెపి బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూర్ ప్రభాకర్,మాజీ అధ్యక్షులు సురకంటి జంగా రెడ్డి,ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్,జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సదానంద గౌడ్,ఎండి.అస్గర్ అలీ,ఎండి.అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అవుశాపూర్ లో నూతన పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవం
## –ప్రారంభించిన ఐఏఎస్ సుబ్రహ్మణ్యం,మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్,మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి








మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(మార్చి.26) జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపల్ లో విలీనం అయిన అవుశాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించిన పోస్ట్ ఆఫసర్ ఐఏఎస్ సుబ్రహ్మణ్యం,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచేందర్ రెడ్డి.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ అవుశాపూర్ ప్రజలకు అందుబాటులో పోస్ట్ ఆఫీస్ కార్యాలయం రావడం సంతోషాకరమైన విషయం అని వృదులకు పింఛన్ కోసం దూరంగా వెళ్ళసిన అవసరం లేకుండా ఉంటుందనీ,సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ఖాతా – ఈ పథకం 60 ఏళ్లు పైబడిన భారతీయ నివాసితులకు అందించే పొదుపు పరికరం.ఖాతా తెరిచిన తేదీ నుండి 5 సంవత్సరాల తర్వాత డిపాజిట్ పరిపక్వమవుతుంది,కానీ పెట్టుబడిదారుడు అదనంగా 3 సంవత్సరాలు ఒకసారి పొడిగించవచ్చు.పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా – పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది భారత ప్రభుత్వం ప్రకటించిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం.ఇది సురక్షితమైన పోస్టాఫీస్ డిపాజిట్ పథకం,ఇది ప్రతి ఆర్థిక సంవత్సరం నిర్ణయించిన విధంగా పన్ను మినహాయింపులు మరియు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తుంది.నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ ఎస్ సి) – ఈ పథకం అనేది పోస్ట్ ఆఫీస్‌లో తెరవగల స్థిర ఆదాయ పెట్టుబడి పథకం.భారత ప్రభుత్వం నుండి ఒక చొరవలో భాగంగా,ఇది చందాదారులను, ప్రధానంగా చిన్న లేదా మధ్యస్థ ఆదాయ పెట్టుబడిదారులను,ఆదాయపు పన్నుపై ఆదా చేస్తూ పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహించే పొదుపు బాండ్.కిసాన్ వికాస్ పత్ర ఖాతా – కిసాన్ వికాస్ పత్ర అనేది పోస్టాఫీసు నుండి వచ్చే సర్టిఫికేట్ పథకం.ఇది దాదాపు 9 సంవత్సరాల అండ్ 10 నెలల కాలంలో ఒకేసారి పెట్టుబడిగా రెట్టింపు కావచ్చని ఇలా అనేక వసతులు ఉంటాయనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కడుపోలా మల్లేష్,కూతడి రవీందర్,ఉపాధ్యక్షుడు నాగరాజు,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నాగరాజు,కావడి మాధవ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,వెంకట్ రెడ్డి,దొంకెని శంకర్ గౌడ్,సల్మాన్, మల్లేష్‌యాదవ్,చిన్నయాదవ్,డిపార్ట్మెంట్‌సూపరింటెండెంట్ శ్రీనివాస్,ఏఎస్పిఆర్ విష్ణు జ్యోతి,అసిస్టెంట్ సూపరింటెండెంట్ వెంకన్న,పోస్ట్ ఇన్స్పెక్టర్ తిరుపతి, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పన్నులు వసూలు చేయాలి




జనసముద్రం న్యూస్ (మార్చి.26)
జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎంపీవో ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని బుధవారం రోజున నిర్వహించారు, ముఖ్యంగా ఎన్ పి ఏ అవార్డులకు సంబంధించి అన్ని గ్రామ పంచాయతీల వివరాలు సంబంధిత ప్రొఫార్మాలో పొందు పరిచి అందజేయాలని, రెండు రోజుల్లో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో 100% ఇంటి పన్ను వసూలు చేయాలని, ఎల్ఆర్ఎస్ చెల్లించే నగదు పెండింగ్ లో ఉన్నవారికి ఫోన్ చేసి ఈనెల 31 తారీకు వరకు చెల్లించాలని తెలియజేయాలని, వేసవికాలంలో గ్రామాలలో తాగునీటి కి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ ద్వారా చేపట్టే రోడ్లకు తీర్మానాలు చేసి అందజేసి పనులు ప్రారంభించాలని, గ్రామపంచాయతీలో ఉండే అన్ని రకాల రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ఇంటి పన్ను వసూలు రూపాయలు క్యాష్ ఇన్ హ్యాండ్ లేకుండా ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని, గ్రామాలలో మల్టీపర్పస్ వర్కర్ల చేత ప్రతిరోజు పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని, కార్మికులకు సంబంధించిన వేతనాలు పెండింగ్ వివరాలు తెలియజేయాలన్నారు, ఈ కార్యక్రమంలో జైపూర్ మండలం ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## చలివేంద్రం ఏర్పాటు




జనసముద్రం న్యూస్ భీమారంమార్చి26:
భీమారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భీమారం బస్టాండ్ వద్ద బుధవారం రోజున చలివేంద్రాన్ని భీమారం ఎంపీడీవో మధుసూదన్ ప్రారంభించారు, భీమారం మండలంలోని 11 గ్రామ పంచాయతీల ప్రజలు భీమారం కేంద్రంగా రాకపోకలు సాగిస్తారని వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొనిచలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు, చలివేంద్రాన్ని నిర్వహించడానికి ఒక వ్యక్తిని నియమించినట్టు తెలిపారు, వారి వెంట భీమారం మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉన్నారు

## సేవాలాల్ మహారాజ్ దీక్ష చేపట్టి ఆధ్యాత్మిక మార్గంలో బంజారా యువకులు



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
మార్చి 26 మెదక్ జిల్లా బంజార ప్రజల ఔనత్యాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికి సేవాలాల్ మహరాజ్ గారి బాటలో నడిచేందుకు ప్రజలకోసం చేసిన ఉద్యమం ధర్మప్రచారం, ఆర్ధిక సంస్కరణలు, మతమార్పిడిని అరికట్టడం కోసం బంజారా లా గురువు నడిచిన బాటలో నడిచేందుకు 11 రోజుల పాటు దీక్ష చేపట్టి భక్తి, భజనాలు, హెూమలతో 11 రోజులు పూర్తి చేసి శ్రీ రామనవమి రోజున బంజారాలకాశిగాపిలవబడేపౌరఘడ్ లొ దీక్ష విరమించడం జరుగుతుంది.

## మతి స్థిమతం లేని వ్యక్తిని ఆశ్రమానికి చేర్చిన చీర అయిలయ్య






యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.26)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు వద్ద గత పది రోజులుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న వ్యక్తిని బుధవారం రోజున చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాధ ఆశ్రమానికి చేర్చిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్చీర అయిలయ్య.
ఈ కార్యక్రమంలో కడెం సాయిలు,గాండ్ల రవి,చీర రమేష్,మంద నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ



వెల్దండ,మార్చ్,27(జనసముద్రం న్యూస్)
పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల్లో బీచని బాల కృష్ణ తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత పది రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను కలిసి తాము విజయం సాధిస్తే ఏం చేస్తాం అని చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల్లో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. బాలకృష్ణకు 31 ఓట్లు రాగ పాపిశెట్టి శ్రీనివాస్ కు 26 ఓట్లు రావడంతో 5 ఓట్ల మెజారిటీతో బాలకృష్ణ గెలపొందినట్లు ఎన్నికల అధికారులుగా వివరించిన విజయభాస్కర్, వెంకట్ రెడ్డి లు ప్రకటించారు. విజయం సాధించిన బాలకృష్ణను జిల్లా రైస్ మిల్లర్లు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. తన విజయం కోసం కృషి చేసిన వారితోపాటు ప్రతి ఒక్కరికి బాలకృష్ణ కృతజ్ఞతలు చెప్పారు. పెద్దల సహకారంతో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## హైదరాబాదులో జరుగు అందాల పోటీలను రద్దు చేయాలి.:పిఓడబ్ల్యూ డిమాండ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 26
మహబూబాబాద్ పట్టణ పరిధిలో హైదరాబాదులో జరుగు 72 వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం గృహ లక్ష్మీ పథకం కింద నెలకు 2500 రూపాయలు చెల్లించాలని మహిళపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు హత్యలను అరికట్టాలని తదితర డిమాండ్లతో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ తహసిల్దారు కార్యాలయం ముందు ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది.
కార్యక్రమం ఉద్దేశించి పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గుజ్జు కృష్ణవేణి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు, హత్యలు నిమిషానికి ఒకటి జరుగుతున్న వాటిని నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారు వాటికి గల కారణాలను అరికట్ట కుండా అందాల పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని మహిళలను నేటికీ ప్రభుత్వాలు అంగడి సరుకుగా నే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీల పేరుతో హైదరాబాదులో వ్యాపార లాభం కోసం చూడకుండా పోటీలను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కల్పన మునీత జ్యోతి పద్మ స్వప్న మౌనిక తదితరులు పాల్గొన్నారు

## చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. త్రిపాటి

మార్చి 26 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్. శ్రీదేవి ఎలాంటి ఆపరేషన్లు లేకుండా నార్మల్ గా మహిళ గర్భిణీ స్త్రీలకు డెలివరీ చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఓ గర్భిణీ మహిళలకు నార్మల్ డెలివరీ చేశారు. పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి ఎంతో సంతోషంగా ఉన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళింది. దీంతో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశీలించి ఔట్ పేషెంట్, ఒపీ గర్భిణీలకు అందిస్తున్న రిజిస్టర్లను ఆమె తనిఖీ చేశారు. అవుట్ పేషంట్, ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషంట్లతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పేషెంట్లను ఒక్కొక్కరిని మందలిస్తూ మందులు మంచిగా ఇస్తున్నారా, డాక్టర్లు సరిగా



చూస్తున్నారా అనిబెడ్లపై ఉన్న పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ అందరూ సమయానికి వచ్చి పని చేస్తున్నారా గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా నడుస్తున్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆస్పత్రి 24 గంటలు నడిచే విధంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు .ఇక్కడ స్టాఫ్ నర్స్ పోస్ట్ కాళీ ఉన్నందున భర్తీ చేయాలని డాక్టర్ శ్రీదేవి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఆశ వర్కర్లు విధులను ఎలా నిర్వర్తిస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నార్మల్ డెలివరీలు చేయడానికి కావలసిన సదుపాయాలన్నింటినీ సమకూరుస్తానని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి నిరుపేద ప్రజలకు అందిస్తున్నసేవలను గుర్తించి బాగున్నాయనిసంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బంది ప్రతిరోజు సమయానికి హాజరై తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా క్రమశిక్షణ కలిగి పనిచేయాలని సిబ్బందికి సూచించారు. మనం చేసే సేవనే ప్రజలు ఎల్లవేళలా గుర్తుంచుకుంటారని ఆమె పేర్కొన్నారు. ఈ ఆస్పత్రికి అన్ని విధాలుగా కావలసిన సదుపాయాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడమే మన కర్తవ్యం అని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఇక్బాల్, ఎంపీడీవో సునీత, తాసిల్దార్ రామకాంత్ శర్మ ఏఎన్ఎం లు , ఆశా వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీ హెచ్ పి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేయండి

### సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి సాంబార్ వెంకటస్వామి



ఆర్కెపి - సీ హెచ్ పి లో పనిచేస్తున్న కార్మికులకు వేసవికాలంలో ఎండలు ముదురుతున్న వేసవి ఉపశమన చర్యల దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని, దుమ్ము నివారణ చర్యల్లో భాగంగా డస్ట్ మాస్కులు ఇవ్వాలని, డిసెంబర్ నాటికి పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను భర్తీ చేయాలని,ఖాళీలతో సంబంధం లేకుండా షాంప్లింగ్ మజ్దూర్ ప్రమోషన్లు ఇచ్చేటప్పుడు శాంపిల్ అసిస్టెంట్ క్యాట్ -2 ఇచ్చేలా క్యాడర్ స్కీమును సవరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎస్.ఈ. చంద్రమౌళికి వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ లోని సి.హెచ్.పి లవద్ద పనిచేస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చే యాజమాన్యం ఏరియా సి.హెచ్.పి. లలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం ఇవ్వడంలో వివక్ష చూపుతున్నారని, గుర్తింపు సంఘం తమ వంతు బాధ్యతగా ఓసి కార్మికులతో సమానంగా సి.హెచ్. పి.కార్మికులకు ఇప్పించాలని,అవుట్ డోర్ లో పని చేసే సివిల్,వర్క్ షాప్,సెక్యూరిటీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇప్పించాలని, గుర్తింపు సంఘం అలసత్వం వల్లనే సెప్టెంబర్ లో ఇవ్వగా మిగిలిన ప్రమోషన్లను మార్చిలో ఇవ్వకుండా ఆలస్యం జరుగుతుందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ ఆయిందాల శ్రీనివాస్,బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి అల్లి రాజేందర్ లు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు పచ్చల జగన్ సొంత నిధులతో రంజాన్ తోఫా.పంపిణీ..





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం.లాగాఈసంవత్సరంకూడా.ఈరోజుభువనగిరి పట్టణంలోస్థానిక 20 వార్డ్ మాజీ కౌన్సిలర్.. పచ్చాల హేమలత జగన్మోహన్ గారి సొంత నిధులతో.. 20 వార్డు.ముస్లిం సోదరులకు.. కీర్తిశేషులు సయ్యద్ అస్మతుల్లాషాగారిజ్ఞాపకార్ధరరంజాన్ తోఫా అందీయడం జరిగినది..
ఈకార్యక్రమంలో. నరాల ఎట్టయ్య. ,సయ్యద్ ముల్తానిషా (ముత్తు),వెలిగి సురేందర్,మహమ్మద్ అక్బర్. అరుణ్ షరీఫ్., చాగంటి సురేష్ ,పల్లెపాటి రామాంజనేయులు, నాగారం శంకర్ ,ఉబేద్. , కర్తల జగన్, మాధగోని కిషన్ బాబు,మాటూరు శివ, ఇండ్ల బాలరాజ్, సద్దాం మరియు భీష్మ యూత్ సభ్యులు ,గాంధీనగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రకులాల పేదలకు రాజీవ్ యువ వికాసం పథకం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
రాజీవ్ యువ వికాసం పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన యువకులకు ప్రభుత్వం రూ.4లక్షల వరకు ఆర్థిక సాయం చేయనుంది. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిం చారు.
ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిచేకూరుతుందని ఇటీవల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తాజాగా.. ఈ పథకంకు అగ్రకులాల్లోని పేదలకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది.



రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈబీసీ)కు యూ నిట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈబీసీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించను న్నారు.
రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అగ్రవర్ణ పేదలకు కూడా అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి, తెలంగాణ మంత్రులకు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సప్తమ బ్రహోత్సవాలు.

### చక్రస్నానం పూర్ణహుతి గరుడ వాహన సేవ ధ్వజారోహణ పవళింపు సేవ.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 26
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శ్రీరామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి సప్త బ్రహ్మ ఉత్సవాల సందర్భంగా నిన్న అలివేలుమంగా పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏడు గంటల 30 నిమిషములకు శుభ ముహూర్తాన శ్రీ అలివేలుమంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవం అంగరంగ వైభవంగా పురోహితుల మంత్రోచ్చారణల తో మొదలై సన్నాయి వాయిద్యాల ,అశేష భక్తుల మధ్య కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవంలో నగర ప్రముఖులు దంపతులు కళ్యాణంలో కూర్చొని స్వామివారి కృపాకటాక్షాలు పొందినారు.ఈ కళ్యాణాన్ని బ్రహ్మశ్రీ గుడి రాధాకృష్ణమూర్తి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ కృష్ణ ప్రసాద్ హెచ్ శ్రీ వాచవ్ అగ్నిహెూత్రం మిథున్ బాబు నిర్వహించినారు. ఈ కళ్యాణంలో మహిళలు అత్యధికంగా పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించినారు. బుధవారం ఉదయం విష్వక్సేన పూజ పుణ్యాహవాచనం నిత్య హెూమం బలిహరణ అవబ్రదోత్సవం చక్రస్నానం పూర్ణాహుతి నిర్వహించినారు ఈ కార్యక్రమంలో దంపతులు భక్తులు చక్రసస్నానంలో భాగంగా అర్చకులు భక్తులు పాల్గొని రంగులు చల్లుకొని చక్రస్నానంలో పాల్గొన్నారు. తదనంతరం పూర్ణాహుతి నిర్వహించినారు. సాయంత్రం స్వామివారికి గరుడ వాహన సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పురవీధుల్లో మహిళలు కోలాటం చేస్తూ భక్తి పాటలతో నిర్వహించారు. ఈ కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 26:
జైపూర్ మండల గ్రామపంచాయతీ కార్యదర్శులతో బుధవారం రోజున జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు, వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2020-లో వచ్చిన దరఖాస్తు లు చెల్లించిన రుసుములపై, ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద, ప్రభుత్వ నిధుల నుండి క్రిమిటోరియంకు రోడ్ల పనులు, ఆర్టిఐ లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చూసుకోవాలని



తెలిపారు,